డ్రగ్స్‌కు దూరంగా ఉందాం...

భవిష్యత్తును కాపాడుకుందాం

'పాఠశాల విద్యార్థులకు డ్రగ్ అభ్యాన్ అంశంపై అవగాహన

' జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి




04



నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 27 జూన్ 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


# అసాంఘీక కార్యకలాపాలకు అడ్డా..

## అధికారులకు పట్టని పాత తహసీల్దార్ కార్యాలయ భవనం

## మందు బాబులు, అల్లరి మూకలకు నిలయంగా మారిందంటున్న స్థానికులు

పెద్దపల్లి రూరల్, జూన్ 26 (నినాదం) రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ఆ భవనం అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. అందులో అల్లరి మూకల చిల్లర పనులు కొనసాగుతున్నాయి. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని పాత తహసిల్దార్ కార్యాలయం భవన దుస్థితి ఇలా దాపురించింది.



ఎలిగేడు మండల కేంద్రంలో 2006లో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల అదనపు తరగతుల గదులను ఆర్.ఐ.డి.ఎఫ్.నిధులతో నిర్మించారు. జూలపల్లి మండలం పరిధిలోని ఎలిగేడు ను ప్రభుత్వం నూతన మండలంగా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రైవేట్ అద్దె భవనంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.అప్పటికే అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు పూర్తయి ఖాళీగా ఉండడంతో,ఆ భవనంలోకి తాత్కాలికంగా తహశీల్దార్ కార్యాలయాన్ని బదిలీ చేశారు. కాగా మూడేళ్ల క్రితం తహశీల్దార్ కార్యాలయాన్ని సొంత భవనంలోకి మార్చారు. గ్రామపంచాయతీ,ఎమ్మార్వో , ఎంపీడీవో కార్యాలయాలకు వంద అడుగుల దూరంలో ఉన్న పాత తహశీల్దార్ కార్యాలయం ఇప్పుడు శిథిలావస్థకు చేరింది. అల్లరి మూకల చిల్లర పనులకు ఇప్పుడా భవనం అడ్డాగా మారింది.మందుబాబులకు,అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైంది. భవన గదుల్లో ఎక్కడ చూసినా ఖాళీ మద్యం సీసాలు, ఇతర వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. గోడలపై అసభ్యకరమైన బొమ్మలు, రాతలు కనిపిస్తున్నాయి. ఇదంతా మూడేళ్లుగా జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టించుకోకపోవడం లేదని స్థానికులు తెలిపారు. అయితే ఈ భవనం ఏ శాఖకు సంబంధించిందనేది అధికారులే చెప్పలేక పోతున్నారు. కాగా మరమ్మతులు చేసి ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునేందుకు జిల్లా అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్



వివరాలు 2లో

### గుట్కాను జిల్లాలో సమూలంగా

## రూపుమాపడమే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు!**

**రూ 8 లక్షల విలువైన నిషేధిత గుట్కా స్వాధీనం**



వివరాలు 8లో

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా గుట్కాలను సమూలంగా రూపుమాపడం అనే లక్ష్యంతో ఎస్పీ., డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ టీం సీ ఐ రాణా ప్రతాప్ , ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి బుధవారం ఆసిఫాబాద్ పట్టణం లోనీ ఫారెస్ట్ చెక్ పోస్టు ఆఫీసు వెనుకల ఉన్న గోదాం లో ప్రభుత్వ నిషేధిత గుట్కా నిల్వలు గుర్తించి వాటిని పట్టుకున్నారు.

### యువత మత్తుకు బానిసలై

# జీవితాలను నాశనం చేసుకోవద్దు

### ముల్కనూర్ ఎస్సై సాయిబాబు

**భీమదేవరపల్లి జూన్ 26 (నినాదం న్యూస్)** యువత మత్తుకు బానిసై తమ నిండు జీవితాలను బలి చేసుకోవద్దు,మాదకద్రవ్యాల నిర్మూలన లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా ముల్కనూర్ పోలీసుల ,వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే నష్టాలపై భీమదేవరపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా



మాదకద్రవ్యాల అక్రమ రవాణా,దుర్వినియోగం పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామ్యం అవుతానని వీటి వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ మత్తు వ్యసనాలు నేటి యువతరాన్ని చిత్తు చేస్తుందన్నారు.యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి వంటి మత్తుపార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు.యువత మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.మాదక దవ్యాలను వినియోగించిన, అక్రమ రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కోసం అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముల్కనూర్ పోలీసులు, వైద్యాధికారి డాక్టర్ రెహమాన్, కేఎల్ఎన్ స్వామి,ఏంస్వరూప, శ్యామల.ఎస్ స్వరూప, జీ.స్వరూప,కే.రాణి,కే.స్వరూప,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవిష్యత్తును కాపాడుకోండి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి




**మెట్ పల్లి.జూన్ 26.నినాదం ప్రతినిధి:** మాదకద్రవ్యాలు నిర్మూలన దినోత్సవ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే దుష్పరిమానాల గురించి పోలీస్ శాఖ వారు అవగాహన కలిగించారు. ఈ సందర్భంలో ఏఎస్ఐ అంజనేయులు మాట్లాడుతూ సంఘవిద్రోహులు వారి కార్యకలాపాలను సాగించుకొనుటకు అమాయకులైన యువకులకు దొంగ చోటున అలవాటు చేస్తున్నారని. మాదకద్రవ్యాల ను వినియోగించిన తర్వాత బానిసలుగా మారుతారని. దానివల్ల కుటుంబాలు నాశనం అవుతాయని. యువతకు అలాంటి. వాటికి దూరంగా ఉండాలని. మీ దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని చెప్పారు. దానివల్ల మీరు సమాజానికి సేవ చేసిన వాళ్ళు అవుతారని ఉద్బోధించారు. దాని అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు ద్రవ్యాల వినియోగం వల్ల అది మనిషిలోని మెదడుపై ప్రభావం చూపి దానివల్ల భయం ఆందోళన అభద్రత వంటి అనేక రకాల రుగ్మతలకు దారితీస్తుందని ఒక్కోసారి మోతాదు ఎక్కువైతే ప్రాణాలు కూడా పోవచ్చు అని వివరించారు. అలాంటి మాదకద్రవ్యాల కు (డ్రగ్స్)కు దూరంగా ఉండాలని. వాటి నిర్మూలన పూర్తిగా నిర్మూలిద్దామని అది కూడా యువత తోటే సాధ్యమని. మన సమాజాన్ని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనకే ఉందని. విద్యార్థిని విద్యార్థులు ఉపన్యాసకులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ బి జనార్దన్ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి చిలకమారి శ్రీనివాస్ .ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త జనార్దన్ దశ దిన కర్మలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**పాలేరు జూన్ 26(నినాదం న్యూస్):** పాలేరు నియోజకవర్గం నేలకొం డపల్లి మండలం కేంద్రంలో స్వాతంత్ర్య సమర యోధులు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్తా జనార్దన్ రావు దశ దిన కర్మ కార్యక్రమంలో, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. అనంతరం వాసవి భవన్ ఫంక్షన్ హాల్ నందు నేలకొండపల్లి మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున నిర్వహించిన సంతాప సభలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, తన తుదిశ్వాస విడిచే వరకూ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని వారు కొనియాడారు. ప్రజలతో ఆయన కలిసిమెలిసి జీవించేవారని అన్నారు..నిస్వార్థంగా కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా తను చేసిన కార్యక్రమాలు ఎన్నటికీ మర్చిపోలేము అని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్





**మెట్ పల్లి.జూన్26 నినాదం ప్రతినిధి:**ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా,వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దండి మూలరాంపూర్ భర్తీపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గోధూర్, ఇబ్రహీంపట్నం, కోజన్ కొత్తూర్ గ్రామాల్లో మొత్తం రూ.28,03,248 విలువైన 28 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో వారితోపాటు జడ్పిటిసి కంఠం భారతి రమేష్,ఎంపిపి జాల భీమేశ్వరి జగన్,వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి ,మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి , నాయకులు నేమూరి సత్యనారాయణ, జె.డి సుమన్ ,ఎలేటి చిన్నారెడ్డి మాజి సర్పంచులు, ఎంపిటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ పరివర్తన పోస్టర్ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన మెట్‌పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ తిరుమలదేవి**

**మెట్ పల్లి. జూన్26. నినాదం ప్రతినిధి:** మెట్ పల్లి పట్టణంలో గాజులపేట అంగన్వాడి సెంటర్లో ఏర్పాటుచేసిన మిషన్ పరివర్తన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మెట్‌పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ తిరుమలదేవి ఈ కార్యక్రమం అనంతరం సిడిపిఓ తల్లిదండ్రులు పిల్లలతో మరియు కాలనీ వాసులతో మాట్లాడుతూ యువత మద్యం గంజాయి లేదా మత్తు ఇంజక్షన్లకు బానిసలు కాకండి... వాటి వల్ల కలిగే అనర్థాలు యువతకు రోగ నిరోధక శక్తి క్షీణిస్తుంది, క్రమంగా ఆరోగ్యం క్షీణిస్తుంది, HIV/AIDS వంటి వ్యాధులకు గుర్తించాలని వృత్తి వ్యాపా రాలలో నష్టం వాటిల్లుతుంది తీవ్ర ఒత్తిడి చేత మరణించడం జరుగును ఈ మత్తు పదార్థాలకు బానిస అయిన వారు దొంగతనాలు అత్యాచారాలు హత్యలు చేయుట కూడా ఆస్కారం ఉంది. చదువులో వెనుకబడటం కుటుంబంలో కలహాలు సమాజంలో మరి కుటుంబంలో గౌరవం లేకపో వడం. ఇలాంటి ఎన్నో పరిమాణాలు చోటు చేసుకుంటారని. ఇలాంటి వాటికి అందరూ దూరంగా ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శోభారాణి, టీచర్ మాదస్తు లక్ష్మిసిహెచ్ విజయలక్ష్మి , ఆయా భూలక్ష్మి, పద్మ, ఏఎన్ఎం శారద, రూప, లాస్య, సుజాత, పిల్లలు కాలనీవాసులు పాల్గొన్నారు.



## త్వరలో ఖమ్మం జిల్లాలో మాల మహానాడు మండల కమిటీల నియామకం

**పాలేరు జూన్ 26(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లాలో త్వరలో అన్ని మండలాలలో మహానాడు మండల కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు. ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్. గుంతేటి వీరభద్రం చెప్పారు. బుధవారం నేలకొండపల్లిలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి దాసరి స్వామినాథం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ మాల సోదరులు ఏ పార్టీలో ఉన్నా మాలలకు అన్యాయం జరిగిందంటే ఐక్యంగా ఉద్యమించా ల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. మన జాతికి ముందున్న సమస్య ఎస్సీ వర్గీకరణ మంద కృష్ణ మాదిగ నరేంద్ర మోడీతో కలిసి వర్గీకరణ కోసం కృషి చేస్తున్నారని నరేంద్ర మోడీ కూడా చేస్తానని చెప్పా రని అందుకు నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారని దీన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత మాల సోదరులందరికీ ఉందని వీరభద్రం చెప్పారు. జిల్లా కమి టీని వేయడం జరిగిందని. రెండు రోజుల క్రితం ఖమ్మం పట్టణ కమిటీని కూడా నియమించామని. త్వరలో అన్ని మండలాలు తిరిగి మాలలను ఐక్యం చేసి మండల కమిటీలు వేయనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని. తెలంగాణ రాష్ట్రంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ లో మాదిగలే రెండు రకాలుగా రుణాలు తీసుకుంటున్నారని ఒకటి లీడ్ క్యాప్ ద్వారా. మరియు ఎస్సీ కార్పొరేషన్ లో రుణాలను తీసుకుంటూ వారు అభివృద్ధి చెందుతున్నారని. ఎస్సీ కార్పొరేషన్ లో కూడా మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఉదాహరణకు 100 మందికి ఎస్సి వారికి లోన్లు ఇస్తే అందులో 70 శాతం మంది మాదిగలే వినియోగించుకుం టున్నారని మిగిలిన 30 శాతం కూడా( లీడ్ క్యాప్) తోళ్ల పరిశ్రమల పేరుతో రుణాలు పొందుతున్నారని వీరభద్రం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం మాలలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి 100 కోట్ల నిధులను కేటాయించాలని వీరభద్రం కోరారు. రాష్ట్రంలో దేశంలో దళితులపై దళిత మహిళలపై హత్య అత్యాచారాలు పెరిగిపోయాయని వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. కొన్ని పోలీస్ స్టేషన్లో కూడా మాల సోదరులు ఎస్సీ యాక్ట్ పెడితే వాటిని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్లు పట్టించుకోవడంలేదని అలా ముందు జరిగితే ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు కొట్టే సుధాకర్. గుమ్మడి కనకరాజు. ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామా ప్రభాకర్. జిల్లా నాయకుడు దాసరి శ్రీనివాస్. నేలకొండపల్లి మండలం మాల మహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం. మాజీ అధ్యక్షుడు బైరం సుందర్రావు. చిరంజీవితదితరులు పాల్గొన్నారు.



## తాను తన భర్త నాకు రక్షణ కల్పించాలని వేడుకోలు

**అల్వాల్, జూన్ 26 (నినాదం న్యూస్):** తమపై అక్రమ కేసు బనాయిస్తూ తోడబుట్టిన సోదరి తల్లితో పాటు తాను అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని, తల్లి ఆస్తి కోసమే తమపై తప్పుడు కేసు పెడుతున్నారని.. తన తల్లి మరణంపై సమగ్ర విచారణ జరిపి మాకు న్యాయం చేయాలంటూ బాధితుడు వెంగల శశాంత్ తన భార్య వెంగల సాయి శాంతితో అల్వాల్ మీడియాను ఆశ్రయించారు. బుధవారం అల్వాల్ ప్రెస్ క్లబ్ లో వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం తన తల్లిని కొట్టాడని తన తల్లితో సోదరి అన్నం భువనేశ్వరి అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని పేర్కొన్నాడు. తమ ఆస్తి కోసమే సోదరి భువనేశ్వరి, ఆమె భర్త అన్నం కృష్ణ ఈ తతంగం నడిపిస్తున్నారని, తమ తల్లిదండ్రుల ఆస్తిపాస్తులను చూస్తుందని, గత రెండు రోజుల క్రితం తల్లి




చనిపోవడంతో ఆస్తులు దక్కించుకోవడం కోసం, ఇలాంటి సంఘటనలు పుట్టిస్తుందని ఆరోపించారు. తన తల్లి రేణుక ఇచ్చిన ఫిర్యాదుతో పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని తనను కొట్టారని వెల్లడించారు. తాము పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తల్లి మరణం పై సమగ్ర విచారణ జరిపి పోలీసుల తమకు న్యాయం చేయాలని కోరారు. తమ తల్లి మరణం పై రష్ ఆసుపత్రిలో, తమ ఇంట్లో , పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరా ఫుటేజ్ లను ఆదినంలోకి తీసుకోవాలని తెలిపారు.

# జగదీర్‌గుట్ట పోలీస్ స్టేషన్‌లో బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ





**ఫిర్యాదు దారులతో మాట్లాడిన డిసిపి.**

**సిబ్బంది పనితీరుపై ఆరా**

**పోలీసుల గస్తీ,సీసీ కెమెరాలు ఏర్పాటు మరింత పెంచాలని డిసిపి ఆదేశం**

**కుత్బుల్లాపూర్, జూన్ 26 (నినాదం న్యూస్):** నిత్యము పెరిగిపోతున్న మోసాలు, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు. బాలానగర్ జోన్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ను డిసిపి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులతో డిసిపి స్నేహపూర్వకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రతిక్షణం ప్రజలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. ప్రతి సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో,స్నేహభావంతో మర్యాదపూర్వకంగా మెదులుకోవాలన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేరాలు అదుపు చేసేందుకు కృషి చేయాలన్నారు. సమాజంలో పోలీస్ శాఖ విధి నిర్వహణ ఎంతో కీలకమైందని స్పష్టం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా పోలీసులకు సహకరించే విధంగా మమేకమై పనిచేయాలన్నారు. అనంతరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ క్రాంతి, ఎస్ఐలు తదితరులతో మాట్లాడిన డిసిపి జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఎల్లప్పుడూ గస్తీ నిర్వహిస్తూ, వాహనాల తనిఖీలు నిర్విరామంగా చేపట్టాలని పేర్కొన్నారు. నిర్మానుష ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేసి బహిరంగంగా మద్యం సేవించే వారిపై, గంజాయి ముఠాలు, మందు బాబుల బెడద లేకుండా విజ్ బుల్ పోలింగ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు కొత్తవి ఏర్పాటు చేయాలని బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ ఆదేశించారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## డిసి రవికుమార్

**రాజేంద్ర నగర్ బుదవారం జూన్ 26, ( నినాదం )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాలని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సూచించారు. ప్రజా పాలనలో ప్రజలు సమర్పించిన ధరఖాస్తుల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరి చేసుకోవడానికి మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోని ప్రజలు లబ్ధిపొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అరుహలైన ప్రతి ఒక్క రు ఉపయోగించుకునేలా అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ప్రజలు ఇచ్చే ధరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి లబ్ధి చేకూర్చుతామని తెలిపారు.



# విద్యార్థులు, యువత 'మత్తు' బానిసలు కావొద్దు డిసిపి శ్రీనివాస్




**రాజేంద్రనగర్ బుధవారం జూన్ 26, ( నినాదం )** డ్రగ్స్ కు అలవాటుపడి విద్యార్థులు, యువత జీవితాలను చిత్తు చేసుకోవద్దని రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ అన్నారు. బుధ వారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెటర్నరీ కాలేజీలో మాదక ద్రవ్యాల నిరోధం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి వెటర్నరీ కాలేజీ నుండి డైరీ ఫారం వరకు ర్యాలీలో పాల్గొన్న రాజేంద్రన గర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్, మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి పై ఉక్కుపాదం మోపాలన్నారు. ఒకప్పు డు కాలేజీలో ర్యాగింగ్ ఉండేద న్నారు. కంట్రోల్ చేశామన్నారు. ప్రస్తుతం డ్రగ్స్ పూర్తిగా అరికట్టా ల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కాలేజీలో కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఒకరిని నియమించు కోవాలన్నారు. మాదక ద్రవ్యాల ప్రలోభానికి గురై బంగారు భవిష్యత్తు నాశనం చేసు కోవద్దని విద్యార్థులు, యువతకు సూచించారు. డ్రగ్స్ ప్రమాదకర వ్యసనమన్నారు. చెడు మార్గంలో నడిపిస్తుం దన్నారు. డ్రగ్స్ అలవా టుపడి విద్యార్థులు చదువు మానేసి సర్వస్వం కోల్పోతారన్నారు. బంగా రు తెలంగాణ రూపుదిద్దుకుంటున్న తరుణంలో డ్రగ్స్ మహమ్మారిని పారదోలేందుకు విద్యార్థులు, యువత ముందుకు రావాలన్నారు. డ్రగ్స్ తీసుకోబోమని ప్రతిన బూనాలన్నారు.

# యువకుడి ప్రాణాలను కాపాడిన చేవెళ్ల పోలీసులు




**చేవెళ్ల జూన్ 26 (నినాదం న్యూస్):** ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడిని పోలీసులు సకాలంలో స్పందించి ప్రాణాలను కాపాడారు.చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన విట్టలయ్య కొడుకు ఆనంద్ వయస్సు (21) సంవత్సరం పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ, కుటుంబం జీవనం కొనసాగిస్తున్నారు. ఇంట్లో చిన్న చిన్న గొడవలతో తండ్రి మందలించాడని మనస్థాపంతో ఇంట్లో నుంచి వెళ్ళిపోయి (టాపర్ 77 పౌడర్) నీవాటర్ లో కలుపుకొని మందు తాగు తూ వాట్సాప్ స్టేటస్ పెట్టుకున్నాడని తండ్రి పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సకాలంలో పోలీసులు స్పందించి తక్షణమే, జియో ట్రాక్ ద్వారా లొకేషన్ గుర్తించారు.చేవెళ్ల పట్టణ కేంద్రంలో ని కొనగట్టు శివాలయం సమీపంలో యువకుడిని గుర్తించారు. ప్రథమ చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి కానిస్టేబుల్ నరేష్, హెూంగార్డ్ రమేష్ తల్లిదండ్రులు స్థానికులు అభినందించారు.

### సీజనల్ వ్యాధులు రాకుండా

# స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

**జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్**




**భీమదేవరపల్లి జూన్ 26 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జూన్ 25 నుంచి వచ్చే జూలై 02 వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య సేవలతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మండలంలోని వంగర గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ సేవల్లో గ్రామస్తులు భాగస్వాములు కావాలని కోరారు.అలాగే ప్లాస్టిక్ వినియోగంతో ఎదురౌతున్న అనారోగ్య సమస్యల దృష్ట్యా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు గ్రామస్థులు తమవంతు చేయూత అందించేలా పంచాయతీల్లో చైతన్యం తీసుకురావా లన్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో ముందుగా ఎలాంటి అంటు వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా వారం రోజుల పాటు స్పెషల్ శాని టేషన్ డ్రైవ్ చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామాలలో ప్రతి రోజు రోడ్లు శుభ్రపరచాలని, గుంతలలో నీరు నిల్వ ఉండకుండా పూడ్చివేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలో బుధవారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో పిచ్చిమొక్కలు తొలగించడంతో పాటు మురుగునీటి కాలువలను శుభ్రపరిచారు. అనంతరం వంగర గ్రామం లోని నర్సరీని, సెగ్రిగేషన్ షెడ్ ను పరిశీలించి, గ్రామపంచాయతీలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శు లు జంగం పూర్ణచందర్, గుడికందుల మధు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటికి

# మాజీ మంత్రి కేటీఆర్



**కుత్బుల్లాపూర్, జూన్ 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంబీపూర్ లోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ వచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు నివాసానికి రావడంతో ఆయన కుటుంబ సభ్యులు అమితానందంకు లోనయ్యారు. ఎమ్మెల్సీ ఎంపీపూర్ రాజు నివాసానికి కేటీఆర్ తో పాటు ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యం ను పరామర్శించిన కేటీఆర్



**అల్వాల్, జూన్ 26 (నినాదం న్యూస్)** మేడిపల్లి సత్యము పరమాశించిన టిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీశంబిపూర్ రాజు, ఎమ్మెల్యే వివేక్ బాల్క సుమన్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, ఢిల్లీ పరమేష్, వి.ఎన్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి లీకేజీ సమస్యకు మోక్షము



**అల్వాల్, జూన్ 26 (నినాదం న్యూస్):** రామ్ నగర్ కాలనీ పంజాబ్ కమ్యూనిటీ హాల్ దగ్గర వాటర్ లీక్ అవుతున్న నీటి సమస్యను తొలగించే విధంగా మంగళవారం జరుగుతున్న పనులను పర్యవేక్షించిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. ఎన్నో రోజులుగా వాటర్ పైపులైను లీకేజీ అయ్యి స్థానికులకు ఇబ్బందిగా ఉండేదని ,ఎట్టకేలకు పనులు ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారి ,సిబ్బంది, నాయకులు మల్లేష్ గౌడ్, కన్నా గౌడ్ జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.

## 5వార్డ్‌లో పర్యటించిన చైర్ పర్సన్ కమిషనర్



**రాజేంద్రనగర్ జులై 26, (నినాదం న్యూస్ )** నార్సింగి మున్సిపాలిటీ పరిదిలో ని కోకాపేట్ ఐదవ వార్డులో జరుగుతున్న వై కుంతధామము మరియు రోడ్లు పలు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ నగపూర్ణ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ విజయబాబు , కౌన్సిలర్ శివారెడ్డి , దుర్గేష్ యాదవ్ , మున్సిపల్ శానిటైజర్ ఇంచార్జ్ లచ్చిరాం , సానిటేషన్ సూపర్ వైజర్ మైపాల్ ,వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్ , అనిల్ , బిల్ కలెక్టర్ సంజయ్ , వార్డ్ ఇన్చార్జి సంప్రిత్ , తధితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు..

## ఏపీవిపి ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్**



**సుల్తానాబాద్, జూన్ 26 (నినాదం న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, కా ల్వ శ్రీరాంపూర్,ఓదెల మండలాల వ్యాప్తంగా వి ద్యాసంస్థల బంద్ విజయవం తం అయిందని ఏ బీవీపీ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసు రి ప్రవీణ్ స్పష్టం చేశారు. వారు మాట్లాడుతూ ప్ర భుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించ డంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.గత ప్రభు త్వం హయంలో ఉన్న వసతులు అలాగే ఉ న్నాయని అని చెప్పారు.మధ్య తరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నారని,పరిస్థితులకు భయపడి వారి తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చదివించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్,కార్పోరేట్ పాఠ శాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయ న్నారు.విద్యా సంస్థలబందుకు సహకరించిన పాఠశాలయాజ మాన్యం కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలోసిద్ధార్థ,ఆదిత్య,చందు, రాజు,రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# 28న మెగా జాబ్ మేళా

**- 60 కంపెనీల తరపున కూసుమంచిలో నిర్వహణకు కసరత్తు.. - 5,000మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం**

**పాలేరు జూన్ 26(నినాదం న్యూస్):** పాలేరు: ఉన్నత విద్యను అభ్యసించి కొలువులు రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారికి కొలువుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నారు. గతంలో టీజీఎస్టీఈపీ చైర్మన్ కు మంత్రి లేఖ రాసి ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించగా.. స్పందించిన సంస్థ భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది.
లిజిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యలో..లి ఈ నెల 28వ తేదీన కూసుమంచిలోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు.



ఇందుకోసం 60కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై.. 5,000మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు. 7వ తరగతి నుంచి మొదలు.. 10వ తరగతి, ఇంటర్మీడియట్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీ టెక్, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ విద్యార్హత వరకు వారి స్థాయిలో తగిన కొలువులు చూపనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని సంస్థ పేర్కొంది.

**విభిన్న రంగాల్లో... అనేక అవకాశాలు**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో డ్రైవర్ మొదలు.. ప్రతిష్టాత్మక కంపెనీల్లో అనేక ఉద్యోగాలు లభించనున్నాయి. ఫార్మా కంపెనీలు, ఐటీ విభాగం, మార్కెటింగ్ తదితర రంగాల్లో అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నా రు. ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతుండడంతో.. నిరుద్యోగ అభ్యర్థులు,వారితల్లిదండ్రులు మంత్రి పొంగులేటి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉందాం... భవిష్యత్తును కాపాడుకుందాం

**'పాఠశాల విద్యార్థులకు డ్రగ్ అభ్యూన్ అంశంపై అవగాహన**
**' జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి**






కాప్రా /జవహర్ నగర్, జూన్ 28:నినాదం న్యూస్: డ్రగ్స్ కు దూరంగా ఉందాం... భవిష్యత్తును కాపాడుకుందామని,కొత్తపుంతలతో మత్తు పదార్థాలు మార్కెట్లోకి వస్తున్నాయని, చిన్నారులు వాటికి దూరంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని సమాజానికి మేలు చేసే విధానం అలవర్చుకోవాలని జిల్లాసంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని జవహర్ నగర్ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ అభ్యూన్ అంశంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆదిలోనే మనిషి జీవితం అంతమవుతుందని, విచ్చలవి డిగాపెరిగి పోయిన డ్రగ్స్ను ఉక్కుపాదంతో అరికడదామని అన్నారు. మత్తును తీసుకునే వారికి మంచినిబో ధించాలని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే ప్రశ్నించే తత్వం పెంచుకోవా లని పేర్కొన్నారు. డ్రగ్స్మహమ్మరితో యువత భవిత విచ్చిన్నం అవు తుందని, చేయిచేయి కలుపు దాం... మత్తుపదార్థాలకు దూ రంగా ఉందమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, డీపీఈవోలు నవీన్ కుమార్, ఫయాజ్ ఉద్దీన్, సీడబ్ల్యూసీ మెంబర్ రామ్మోహన్, ఎంఈవో శశిధర్,సీడీపీవో స్వాతి, జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ నాగరాజు, ఎస్సై అనిల్ కుమార్ యాదవ్,ప్రధానోపాధ్యాయుడు ఆజమోహినుద్దీన్, జిల్లా, మండలస్థాయి అధికా రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద కళాశాలలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**చేవెళ్ళ జూన్ 26 (నినాదం న్యూస్ ):** యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో సిఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్ లు కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి తో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్తుకు ప్రమాదం పొంచి ఉందని, అందరూ మత్తుపదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలను తీసుకుంటే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో



విద్యనుబసించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

## బస్తీ దవఖానాను పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, జూన్ 26(నినాదం న్యూస్)** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లోని బస్తి దవఖానను బుధవారం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొద్ది రోజుల నుండి డాక్టర్ లు అందుబాటులో లేక ఎవరు రాకపోవడంతో డాక్టర్ కపూర్ దృష్టికి తీసుకెళ్లి అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగిందని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలపడం జరిగిందని అన్నారు. అనంతరం డాక్టర్ కపూర్ మాట్లాడుతూ రేపటినుండి బస్తి దావఖానలో సంబంధించిన డాక్టరు, నర్స్ ఇతర సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, బాబు, సత్యనారాయణ, కిషోర్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారి హత్య కేసును ఛేదించిన అల్వాల్ పోలీసులు

**అల్వాల్, జూన్ 26 (నినాదం న్యూస్):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాటరింగ్ వ్యాపారి హత్య కేసు రహస్యాన్ని అల్వాల్ పోలీసులు చాకచక్యంగా చేధించారని.. ఇంట్లో పని చేసే వ్యక్తి యజమాని ఇంటిపై కన్నేసి సంపదను దోచుకెళ్లేందుకు వేసిన పథకంలో భాగంగా యజమానిని హత్య చేసినట్లు పేట్ బషీర్ బాద్ ఏసిపి రాములు బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ అల్వాల్లో పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే క్యాటరింగ్ వ్యాపారి అన్వర్ ను హత్య చేసిన నిందితుడు మనోజ్ రాయల్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొ న్నారు. కానాజిగూడ ఇందిర నగర్ కు చెందిన క్యాటరింగ్ వ్యాపారి అన్వర్ ఇంట్లో పని చేసే మనోజ్ రాయల్ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు బానిసై, ఆర్థిక ఇబ్బందుల కారణంగా హత్య చేసినట్లు ఆయన తెలిపారు. ఉత్తరాఖండ్ కు చెందిన మనోజ్ రాయల్ అన్వర్ వద్ద పని చేస్తున్నట్లు, తన యజమానికి ఉన్న సంపదను కొల్లగొట్టాలని పథకం ప్రకారం హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ నెల 13 న అన్వర్ బంధువులు చనిపోవడంతో కుటుంబ సభ్యులు మధ్యప్రదేశ్ కు వెళ్ళగా.. అన్వర్ తిరిగి ఆల్వాలోని ఇంటికి త్వరగా వచ్చినట్లు పేర్కొన్నారు. అన్వర్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయాన్ని



ఆసరాగా తీసుకొని అన్వర్ కు అతిగా మద్యం తాగించిన మనోజ్ గోడకు తలను బలంగా గుద్ది హతమార్చాడని స్పష్టం చేశారు. అన్వర్ మరణించాడని ధృవీకరించు కున్నానంతరం వెం టనే అతని ఏటీఎం కార్డు, నగదు, బంగారం, ద్వి చక్రవాహం తీసుకుని పరారైనట్లు తెలిపారు. అంతేకాకుండా ఏటీఎం కార్డుతో పాటు అన్వర్ ఫోన్ ఉపయోగించి రెండు లక్షల వరకు డబ్బు డ్రా చేసినట్లు గుర్తించారు. ఏటీఎం సీసీ కెమెరాలలో నగదు తీసుకెళుతున్నట్లు గుర్తించి మనోజ్ను పోలీసులు పట్టుకుని విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని పేట్ బషీర్బాద్ ఏసిపి రాములు వివరించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి...

**గుర్తింపు కార్డులు ఇవ్వని, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి: సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**






**చేవెళ్ల జూన్ 26( నినాదం న్యూస్ ):** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, చేవెళ్ల ఆర్డీవో సాయిరాం గారికి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా జూన్ మాసం పిల్లల చదువులు పుస్తకాలు కుటుంబ నిర్వహణ ఇలా అనేక ఖర్చులు ఉన్నాయని ప్రభుత్వం మాత్రం వారికి సమయానికి వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు 51 జీవో ప్రకారం 9,500 వేతనం, గుర్తింపు కార్డులు, సబ్బులు, నూనెలు ఇవ్వని పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26000 నిర్ణయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో లిలిగ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం చేవెళ్ల మండల అధ్యక్షులు నరసింహ మొయినాబాద్ మండల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ షాబాద్ మండల అధ్యక్షులు సత్తయ్య ఉపాధ్యక్షులు నరసింహ సుధాకర్ మహిళా కన్వీనర్ కవిత, ఉమా భాస్కర్ యాదయ్య చిట్టి అర్జున్లి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# రుణాల మేళా





**మల్కాజిగిరి, జూన్ 26(నినాదం న్యూస్):**మల్కాజిగిరి ఇందిరా మహిళా భవన్ లో బుధవారం కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వారి సౌజన్యంతో ముద్ర లోన్స్, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ గారంటీ ప్రోగ్రాం, ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి తదితర రుణాల మీద మేళా నిర్వహించారు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ప్రతినిధులు హరినాథ్, డేవిడ్ పాల్గొని రుణాలు కావాలనుకున్న వారికీ ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఏ డాకుమెంట్స్ కావాలి తదితర విషయాల్లో అవగాహనా కల్పించారు. డాకుమెంట్స్ తెచ్చుకున్న వారికీ తప్పక లోన్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ పి లు బాలత్రిపుర సుందరి, సరిత, శ్రావణి, హేమలత, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అజయ్, పెద్ద ఎత్తున స్థానిక మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ మాయలో పడకూడదు....

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మెహరాజ్**

**సుల్తానాబాద్, జూన్ 26 (నినాదం న్యూస్):** యువత డ్రగ్స్ మాయలో పడకూడదని సుల్తా నాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎండి మెహరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యా ర్థులచేమాదక ద్రవ్యనిర్మూలన సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో డ్రగ్స్ కు వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ పురవీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహిస్తూ అవ గాహన కల్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వ్యసనాలకు బానిసై నేడు యువతరం చిత్తైపోతున్నారని అన్నా రు. డ్రగ్స్, గంజాయి వాడితే అది వ్యసనంగా మారుతుందని దీనితో యువత జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. గంజాయి డ్రగ్స్ వం టి వాటి జోలికి పోకుండా విద్యార్థులు యువత మంచిగా చదువుకొని పైకి రావాలని కోరారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రధానంగా త ల్లిదండ్రుల మాటలు ఉపాధ్యాయుల మాటలు విని, సక్రమంగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎ దగాలని కోరారు. డ్రగ్స్, గంజాయి అరికట్టడం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సిహెచ్ ప్రభాకర్, కళాశాల ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఏడుపాయల దేవస్థానం ప్రాంగణంలో

# మహిళా మృతదేహం లభ్యం

**కొల్చారం 26 జూన్( నినాదం న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారు ప్రాంతంలోని ఏడుపాయల ప్రాంగణంలోని నీటిమడుగులో మహిళ మృతదేహం లభ్యమైన ఘటన బుధవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం యాదాద్రి జిల్లా, మాసాయిపేట్ మండలం, యశోజి పేట గ్రామానికి చెందిన పండుగల రవి(28) తండ్రి యాదగిరి తన భార్య, తల్లి ఆండాలుతో కలిసి కూలి పని కోసం వచ్చి కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి వడ్డెర కాలనీలో నివాసం ఉంటున్నారు. కాగా ఈనెల 22 తన తల్లి ఆండాలు హైదరాబాద్ వెళ్లి కూలి పని చేసుకుందాం అని చెప్పడంతో కొడుకు రవి ఇక్కడే కొన్నాళ్లు పనిచేసుకుని తర్వాత వెళ్దాం అని చెప్పాడు. దీంతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. చివరకు బుధవారం ఏడుపాయల దేవస్థానం ప్రాంగణంలో నీటిమడుగులో శవమై తేలింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. మృతురాలి కొడుకు రవి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే సత్యం పరామర్శించిన చొప్పదండి టౌన్ కాంగ్రెస్ నాయకులు



**చొప్పదండి జూన్ 26 (నినాదం న్యూస్)** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మరణించడంతో చొప్పదండి టౌన్ మండల కాంగ్రెస్ నాయకులు. మేడిపల్లి సత్యం ని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి.ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్. మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య. కాట్నపెల్లి ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్. గుమ్లా పూర్ మాజీ సర్పంచ్ మండల లక్ష్మీ నరసమ్మ లక్ష్మయ్య. సంబయ్య పల్లె మాజీ సర్పంచ్ రామకృష్ణ. లింగంపల్లి దేవదాస్. కొత్తపెల్లి నవీన్. కర్ణాకర్. వేల్పుల నరసయ్య. లింగంపల్లి మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పాఠశాల

# ప్రవేశానికి ఎంపిక

## ఎంఈఓ సురేందర్



**సుల్తానాబాద్, జూన్ 26 (నినాదం న్యూస్):** మండల స్థాయి క్రీడా పాఠశాల ప్రవేశానికి ఎంపిక పోటీలు నిర్వహించామని ఎంఈఓ సురేందర్ తె లిపారు. క్రీడా పాఠశాలలు హకీంపేట ,కరీంనగర్,ఆదిలాబాదులో 2 024-25 సంవ త్సరానికి గాను 4వతరగతిలో ప్రవేశానికి బుధ వారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు ఎంఈఓ సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. దివా కర్,రత్నాకర్ రెడ్డిముఖ్య అతిథు లుగా పాల్గొని, క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ ఎంపిక పోటీలలో మండలంలోని వివిధ పాఠ శాలల నుండి 25 మంది విద్యార్థులు పాల్గొనగా 5 గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాబ డ్డారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు 29వ తేదీన పెద్దపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. వ్యాయామ ఉపాధ్యాయులు సీకే.శ్రీవాణి,ఆసియా బేగం,ప్రణయ్, వెంకటేష్లను సుల్తానాబాద్ మండల ఎస్ జి ఎఫ్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డి.రమేష్,పీడీలుసంధ్య,శ్రీవాణి, ఆసియాబేగం, ప్రణయ్,వెంకటేష్,సిఆర్పి సదానందం విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## పూదరి రాము గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**మెట్‌పల్లి ప్రతినిది, జూన్ 2. (నినాదం న్యూస్):** మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అధినేత జువ్వాడి నర్సింగరావు పార్టీ కార్యాలయంలో సీనియర్ కాం గ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పూదరి రాము గౌడ్ పుట్టినరోజు వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు . ఎంఏ ముఖీమ్ నాయకులు మేడిపల్లి శంకర్,ఇల్లందుల రమేష్, బర్ల సురేష్,గుండు గోపాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు సోమిడి శివ, సంతోష్ మాదిగ, అమ్ముల రాహుల్, సోమిడి శ్యామ్, దినేష్,సోమిడ్డి రాజశేఖర్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్ వేలం పాట వాయిదా.



**కాప్రా /జవహర్ నగర్ జూన్ 26 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన తైబజార్ వేలంపాట మున్సిపల్ నామ్స్ ప్రకారం లేనందున వాయిదా పడిందని ,జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ఒక ప్రకటన లో తెలిపారు, కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీల రోడ్లలో, అంగడి సరుకులు విక్రయించే కూరగాయలు ఇతర ఆపరాల కోసం సరుకులు విక్రయించుకునేందుకు కార్పొరేషన్ పరిధిలోని, తై బజార్ వేలంపాట కొరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, వేలంపాటలో పాల్గొనవలసిందిగా గతంలో ప్రకటన విడుదల చేశారు. తదనుగుణంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో తై బజార్ వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేలంపాట కార్యక్రమంలో ఔత్సాహికులు, పాల్గొన్నారు. కానీ ఇట్టి వేలంపాట మున్సిపల్ నామ్స్ ప్రకారం పాట పాడకపోయినందున, పోయిన సంవత్సరం కంటే ఎక్కువ పాడనందున, ఇట్టి తై బజార్ వేలంపాట ను మేయర్, కమిషనర్ ఆదేశం మేరకు వాయిదా వేశారు. తదుపరి వేలంపాట తేదీ అతి త్వరలో ప్రకటిస్తామని మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి,పేర్కొన్నారు. కార్యక్రమనికి డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా,కార్పొరేటర్లు,హాజరయ్యారు,తై బజార్ వేలంపాటలో లైసెన్సు కలిగిన కాంట్రాక్టర్లు ఆర్వో ప్రభాకర్ యాదవ్, బిల్ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం



**మహేశ్వరం, జూన్ 26 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం రాంపూర్ గ్రామపంచాయతీ గ తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పూర్తి ఇదమ్మ గుడి నిర్మాణంలో భాగంగా ఈరోజు స్లాబ్ నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నగారు స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ తన ట్రస్ట్ ద్వారా స్టీల్ సిమెంట్ భూ ఇప్పించడం జరిగింది స్లాబ్ నిర్మాణానికి సహకరించిన తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి జానయ్య శ్రీశైలం యాదయ్య యాదయ్య ఆంజనేయులు శివ యువ నాయకుడు బోదాస్ నరసింహ పెంటయ్య జంగయ్య చెన్నయ్య ఆంజనేయులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేయండి

- వివేకానంద ఓవర్సీస్ విద్యా వివేక పథకం ద్వారా ఎంపికైన విదేశీ విద్యార్థుల ఆర్థిక భారం తొలగించండి
- బెస్ట్ స్కీమ్ పథకం ద్వారా ఎంపికైన చిరు వ్యాపారులకు అందాల్సిన సబ్సిడీలు ఇవ్వండి
- జిల్లా బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు శాస్త్రుల మధుశ్రీ శర్మ



**కొల్చారం జూన్ 26 ( నినాదం న్యూస్)** గత ప్రభుత్వం తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేసి అందులో భాగంగా వివేకానంద ఓవర్సీస్ విద్యా వివేక పథకం ద్వారా విదేశీ విద్యను అభ్యసించడానికి వెళ్లిన బ్రాహ్మణ యువకులకు సుమారు 20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేదని, ఇదే విధంగా బెస్ట్ స్కీమ్ వంటి పథకం ద్వారా చిరు వ్యాపారాలు పెట్టుకునే పేద బ్రాహ్మణులకు 60 శాతం సబ్సిడీతో రెండు నుండి ఐదు లక్షల వరకు ఆర్థిక చేయూతనిస్తూ అండగా నిలిచిందని మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకుడు శాస్త్ర మధుశ్రీ శర్మ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని స్థానిక పురోహితుడు కోలాచల శ్రీనివాస శర్మ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము చివరి పాలన రోజుల్లో వివేకానంద ఓవర్సీస్ విద్యా వివేక పథకం ద్వారా సుమారు 250 మంది ఔత్సాహిక విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించడానికి వెళ్లారన్నారు. వారికి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదన్నారు. అలాగే బెస్ట్ స్కీమ్ పథకం ద్వారా ఎంపికైన సుమారు 1500 మంది చిరు వ్యాపారస్తులకు ఎటువంటి సబ్సిడీ అందలేదన్నారు. అసలే కష్టాల కొలిమిలో కొట్టుమిట్టాడుతున్న పేద బ్రాహ్మణులు తమ పిల్లలు విదేశాలలో చదివితే భవిష్యత్తు బాగుంటుందనే ఆశతో ప్రభుత్వం మీది నమ్మకంతో స్తోమతకు మించిన అప్పులు తెచ్చి పిల్లలను విదేశాలకు పంపి ప్రభుత్వ సహాయానికై ఎదురుచూస్తున్నారు అన్నారు. ఇటు బెస్ట్ స్కీమ్ పథకంలో ఎంపికై అప్పులు తెచ్చి వ్యాపారాలు మొదలుపెట్టిన చిరు వ్యాపారస్తులు కూడా ప్రభుత్వం అందించే 60% సబ్సిడీ కళ్ళల్లో వత్తులు వేసుకుని కాచుకుర్చున్నారన్నారు. ఓవైపు అప్పుల భారం మీద పడటం, మరోవైపు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో ప్రభుత్వం నుండి ఉలుకు పలుకు లేకపోవడంతో పేద బ్రాహ్మణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి లబ్ధిదారులకు నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రుల మధుశ్రీ శర్మతోపాటు నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రసాద్ శర్మ జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు హరికృష్ణ శర్మ, చంద్రశేఖర్ శర్మ, ఇతర బ్రాహ్మణులు శ్రీనివాస శర్మ, కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై బాలరాం నాయక్‌ని సన్మానించిన విజయ్ రాథోడ్



**మహేశ్వరం, జూన్ 26 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాలరాం నాయక్ గారు విధులు నిర్వహిస్తూ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్న ఎస్సై బాలరాం నాయక్ గారిని బుధవారం అమనగల్లు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ ఎస్సై బాలరాం నాయక్ గారికి తన విధులు బాధ్యతగా వ్యవహరించడం మాత్రమే తెలుసన్నారు వారు ఏ ప్రాంతంలో పని చేసిన మంచి పేరు తెచ్చుకుంటారని ఇదే విదంగా ఎస్సై బాలరాం నాయక్ గారు విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.వారు అమనగల్లు మండలంలో చేసిన సేవలు మారవలేనివి అన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్ నాయక్.భాస్కర్ నాయక్.స్వామి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థికి న్యాయం చేయండి

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులను కలిసిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు కడారం వినయ్ కుమార్, బేగరి రాజు**



**చేవెళ్ల జూన్ 26 (నినాదంన్యూస్):** ఇటీవల దళిత విద్యార్థి పైన దాడి చేసిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోని, విద్యార్థికి తగిన న్యాయం చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంగటి లక్ష్మి నారాయణ, జిల్లా శంకర్‌ని కలిసిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామానికి చెందిన బ్యాగరి రాములు కుటుంబానికి న్యాయం చేయాలని వినతిపత్రి ఇవ్వడం అందజేశారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంగటి లక్ష్మి నారాయణ జిల్లా శంకర్‌వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్నటువంటి గ్రామాలలో నేటికీ దళితులపైన దాడులు జరగడం అనుమానుషం పేద విద్యార్థిని చిత్రహింసలు పెట్టడం సరైనటువంటి పద్ధతి కాదు ఇలాంటి వాళ్లపైన చర్యలు తీసుకో వాలని కచ్చితంగా చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్రఅధ్యక్షులు, ఉపాధ్యక్షుడు కడారం వినయ్ కుమార్, బేగరి రాజు,మాట్లాడుతూ షాబాద్ మండలం కేసారం గ్రామంలో దళితుడు అయినటువంటి బ్యాగరి రాములు కుమారుడు బ్యాగరి యాదగిరి ఏడవ తరగతి చదువుతున్న బాలుడు కేసారం గ్రామంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ అయినటువంటి పోలీస్ మధుసూదన్ రెడ్డి, ఇంటిదగ్గర జమ్మ కాయ తెంపుకున్నందుకు మైనర్ బాలుడిని చితకబాది చిత్రహింసలు పెట్టి కాళ్లకు చేతులకు తాళ్లతో కట్టేసి మానవతా దృక్పథం లేకుండా పాల్పడినటువంటి మధుసూదన్ రెడ్డిని అట్లాగే ఆయన కుమారుడైన టువంటి జగన్మోహన్ రెడ్డిని కూడా వెంబడే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చార్జి షీట్ ఓపెన్ చేసి వారిని కేసు నమోదు చేయాలని డిమాండు అరెస్టు చేయడంలో గోప్యం జరుగు తుందన్నటువంటి ఉద్దేశంతో తోటి బాధితులకు న్యాయం జరగాలని సంకల్పంతోటి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం దళితులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తుంది అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి అప్పల రాజు ,రాష్ట్ర మీడియా కార్యదర్శి పన్నాగారి యాదగిరి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, పంజాగుట్ట పుణ్య భాను కార్యదర్శి దినేష్ రాందేవ్ పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీఓ



**భీమదేవరపల్లి జూన్ 26(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఈనెల 25 నుంచి వచ్చేనెల 02 వరకు జరగనున్న పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి నాగరాజు బుధవారం పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ముల్కనూర్ పోచమ్మ వాడ, ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ పనులను పక్కాగా నిర్వహించాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. బుధవారం చేపట్టిన పనుల్లో మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించారు. నేడు ముల్కనూర్ లోని ఎం సి ఆర్ బి గోదాం ఏరియాలో పారిశుధ్య పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# హెచ్ఎండిఏ ల్యాండ్ వెనక సూత్రధారులు ఎవరు?





- బలవుతుంది అమాయక ఆదివాసుల.?
- మియాపూర్ భూముల కబ్జాల వెనక బడా బాబుల హస్తం ఉందా..?
- డబ్బులు ఇచ్చి మరి అమాయకులను పిలిచినట్లు అనుమానాలు...
- వేగంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- ఏ ఒక్కరిని సహించేది లేదు అంటున్నా పోలీసులు

**శేరిలింగంపల్లి:(నినాదం న్యూస్):** మియాపూర్ స్టాలిన్ నగర్ లోని వందలాది ఎకరాల భూములు వేలాదిమంది జనాలు అందులో పాగా వేసేందుకు గత వారం, పది రోజులుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అధికారులు కొంత వరకు సర్ది చెప్పినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. రాష్ట్రం నలుమూలల నుండి ఆటోలు, డీసీఎంలు, బైక్ ల మీద పిల్లలతో సహా దండయాత్రగా తరలి వచ్చిన జనాలు అందులో పాగా వేశారు. అధికారులు ఎంత నచ్చ చెప్పినా వినే ప్రసక్తే లేదని భీష్మించుకుని కూర్చున్నారు. అధికారులకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు అక్కడి నుండి కాస్త వెనక్కి తగ్గారు. దీంతో మరింత రెచ్చిపోయిన జనాలు చెట్టు, పుట్టా, గుట్ట అనే తేడా లేకుండా కనిపించిన స్థలాన్ని అంతా అక్రమించారు. చెట్లను కొట్టి, చీరలు కట్టి ఎవరికి వారుగా ఇది మా స్థలం అంటే మా స్థలం అంటూ ఎవరికి తోచినంత వారు కబ్జా చేసేందుకు యత్నించారు. వారించిన పోలీసులకు ఎదురుతిరిగారు. అంతటితో ఆగని జనాలు పోలీసులపై ఎదురుదాడికి దిగారు. కట్టెలు, రాళ్లతో పోలీసులపై తిరగబడ్డారు. విధుల్లో ఉన్న పోలీసులను ఉరికించారు. బ్రతుకు జీవుడా అంటూ పరుగులు తీశారు. ప్రత్యక్షంగా చూసిన వారికి అదో సినిమాను తలపించింది. ఇంత తతంగం జరగడానికి అదేదో ఒక్కరోజు జరిగిన ఘటన కాదేమో.. అన్న అనుమానాలు పోలీసు వర్గాల్లోనూ వ్యక్తం అవుతున్నాయి. జనాలను అంతలా పోగేసింది ఎవరు..? పోలీసులపైకి ఉసిగొల్పింది ఎవరు..? ఒక్క మహిళతో ప్రారంభమైన ఈ భూ కబ్జా ప్లాన్ లో వేలాది మంది ఎలా చేరారు. వర్గాలుగా ఎలా ముందుకు వచ్చారు. డీసీపీ చెప్పినట్టు సంఘ విద్రోహ శక్తులు చేరి జనాలను రెచ్చగొట్టారా..? ఇదంతా కావాలనే జరిగిందా అనే ప్రశ్నలు ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**ఒకే ఒకరి వల్ల ఈ తతంగమంతా జరిగింది సూత్రధారి మొత్తం ఒక ఆడ మనిషి...?**

మియాపూర్ భూముల వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుంది. హెచ్



ఎండీఏ భూముల కబ్జాకు యత్నించిన వేలాదిమంది జనాలు ఏకంగా పోలీసుల మీదనే రాళ్లు రువ్వడం, ఆ తర్వాత పోలీసులు వారిని చెదరగొట్టడం, ఆ ఘటనను డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించి పోలీసులపై రాళ్లు రువ్విన వారిని గుర్తించడం, అరెస్ట్ చేయడం, కేసులు పెట్టడం చకచకా జరిగిపోయాయి. కానీ అంతకు ముందు పోలీసులు ఎందుకు మిన్నకున్నారు. జూన్ 5న ప్రారంభమైన ఈ భూ పోరాటాన్ని ఎందుకు లైట్ తీసుకున్నారు అనే ప్రశ్నలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. ఓ సాధారణ మహిళ.. అందులోనూ రోడ్డు పక్కన భోజనాలు అమ్ముకుని జీవించే ఓ సామాన్య గృహిణి రోజూ పెద్ద ఎత్తున మహిళలను పోగేసి మియాపూర్ లోని వందలాది ఎకరాల హెచ్ ఎండీఏ భూములను ఆక్రమించేందుకు యత్నించడం మామూలు విషయమేమీ కాదు. అంతేకాదు ఏకంగా ఫంక్షన్ హాల్ ను అద్దెకు తీసుకుని అందులో సమావేశం ఏర్పాటు చేసి జనాలను మోటివేట్ చేయడం ఇక్కడ గమనించాల్సిన విషయం. ఇదంతా స్థానిక పోలీసులకు, ఎస్బీ వారికి తెలియకుండా ఏమీ జరగదు అనేది అందరికీ తెలిసిందే. అయినా ఆ ఒక్క ఆమె వల్ల ఏం జరుగుతుంది. ఇదంతా మామూలే అని లైట్ తీసుకున్నట్లు ఉన్నారు. కానీ ఆ ఒక్క ఆమెను లైట్ తీసుకోవడం వల్ల ఇప్పుడు పోలీసుల మీదికే రాళ్లు రువ్వి, శాంతి భద్రాతలకు సవాళ్లు విసిరే పరిస్థితి నెలకొంది. ఏకంగా ఈనెల 23 నుండి 29 తేదీ వరకు 144 సెక్షన్ విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వందలాదిమంది పోలీసులను రాత్రి పగలు అనే తేడాలేకుండా పహారాకు ఉంచాల్సి వచ్చింది.

**సిద్ధం చేసింది ఒకరు మరొకరు ఆక్రమించేందుకు ప్రయత్నించారు...**

మాకు ఇళ్ల స్థలాలు కావాలంటూ మొదట మియాపూర్ కష్ట జీవుల కాలనీలో నివసించే సంగీత అనే మహిళా ఓ వ్యక్తి ప్రోద్భలంతో ఈ పోరాటాన్ని ప్రారంభించగా.. ఆమె హోటల్ దగ్గరకు భోజనానికి వెళ్లే ఓ పార్టీ నాయకుడు ఆమెకు మద్దతుగా నిలిచాడు. అనంతరం ఆమె తమ్ముడు కూడా అండగా ఉండడంతో వీరంతా మియాపూర్ భూముల్లో ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేయాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అందుకు ఇంకొంత మంది మహిళలు తోడవడం వీరి పనికి మరింత కలిసి వచ్చింది. ఒకరి ద్దరితో మొదలైన ఇళ్ల స్థలాల డిమాండ్ వంద మందికి చేరింది. దీంతో వీరు మియాపూర్ ఎంఏ నగర్ భూముల్లో చీరలతో ఎవరికి తోచినంత స్థలం వారు కబ్జాకు యత్నించారు. ఈ విషయం ఈనోటా ఆనోటా నగరంలోని పలు కాలనీలలో ఉన్న పేదలకు చేరింది. ఇదే అదునుగా భావించిన వీరు మియాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్ లో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఇళ్ల స్థలాల సాధనకు అందరం కలిసి పోరాడాలని నిర్ణయానికి వచ్చారు. అయితే పోలీసులు మొదటి నుండి వీరికి సర్ది చెప్పే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. కానీ జనాలు అధికంగా రావడంతో పోలీసుల మాటను బేఖాతరు చేస్తూ వచ్చారు. సంగీత ఆమె అనుచరులు. ఇదిలా ఉండగా ఇదే అదునుగా భావించిన మరో వర్గం వారు ఒక్కరోజే ఆటోలు, బైక్ లు, డీసీఎంలలో మియాపూర్ భూముల్లోకి వేలాదిగా తరలివచ్చారు. ఈ పరిణామంతో పోలీసులకు ఏమీ చేయలేని పరిస్థితి తలెత్తింది. అటు సంగీత అనే మహిళ వందలాది మందితో శేరిలింగంపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించింది.

**సాయంత్రం కల్లా అంతా మార్పు జరిగిపోయింది...**

అదేరోజు అంటే జూన్ 22 సాయంత్రానికి సీన్ మొత్తం మారిపోయింది . మొదట ఇళ్ల స్థలాల కోసం జనాలను కూడగట్టిన సంగీత క్రమంగా ఆ భూములకు దూరం అవగా అక్కడికి లక్ష్మీ అలియాస్ సీత తదితరులు ఎంటర్ అయ్యారు. అక్కడి నుండి పరిస్థితి పూర్తిగా పోలీసుల అదుపుతప్పింది. పోలీసుల మీద రాళ్ల దాడి, హెచ్ ఎండీఏ అధికారికి గాయాలు, భారీగా పోలీసుల మోహరింపు ఇలా అన్ని సంఘటనలు చకచకా జరిగిపోయాయి. సాయంత్రానికి మాదాపూర్ డీసీపీ అడిషనల్ డీసీపీ జయరాం, మియాపూర్ ఏసీపీ నరసింహ్మా రావు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తేవడం, ఆ తెల్లవారు సీపీ అవినాష్ మహంతి ఘటనా స్థలాన్ని పరిశీలించి వారం రోజుల పాటు 144 సెక్షన్ విధించడం, రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ దేవేందర్ రెడ్డి పరిశీలించడం అన్ని ఘటనలు వేగంగా జరిగిపోయాయి. అదేరోజు రాత్రి 50 మంది ఆందోళనకారులపై కేసులు నమోదు చేసిన పోలీసులు రాత్రి వరకు 21 మందిని అరెస్ట్ చేశారు. అయితే ఇదంతా నాణ్యానికి ఒకవైపు మాత్రమే.. అసలు ఇంత ఇష్యూ జరగడానికి కారకులు ఎవరు..? వీరి వెనక ఎవరు ఉన్నారు. అసలు ఈ మియాపూర్ లోని 100, 101లలోని వందలాది ఎకరాలపై ఎవరు కన్నేశారు. దీని వెనక ఉన్నది ఎవరు అనేది ఇప్పుడు కీలకంగా మారింది.

# వివాహిత అదృశ్యం



**భీమదేవరపల్లి జూన్ 26(నినాదం న్యూస్):**వివాహిత అదృశ్యమైన సంఘటన ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తకొండ గ్రామానికి చెందిన ఎనగందుల నాగమణి (36) అనే వివాహిత జూన్ 19 వ తేదీ నుంచి కనపడకుండా పోయింది. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, బంధువుల ఇండ్లలో ఆరా తీశారు. ఎక్కడా ఆమె ఆచూకీ దొరకకపోవడంతో ఆమె భర్త ఎనగందుల రాజు బుధవారం పోలీసులకు పిర్యాదు చేశాడు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

## నినాదం కథనానికి స్పందించిన కమిషనర్



**మంచిర్యాల టౌన్ జూన్ 26 (నినాదం న్యూస్ ):** మన నినాదం దినపత్రికలో ఏప్రిల్ 23వ రోజున మన పత్రికలో ప్రచురితమైన “ అక్రమ దారి అడ్డగోలు ప్లాట్ల విక్రయం” అనే కథనానికి స్పందించిన పురపాలక సంఘం కమిషనర్ ఆ లేఔట్ వెంచర్‌కి గల అక్రమ మార్గాన్ని కందకం తీసి మూసివేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకున్నందుకు ప్రజలు హర్షిస్తున్నారు.

## సబ్ రిజిస్టర్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన బాలకిషన్



**మంచిర్యాల టౌన్ జూన్ 26 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణంలో గల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వర్తించిన బాలకిషన్ దాదాపు నెలరోజులు సెలవు తీసుకున్నారు. సెలవు రోజు పూర్తయిన తర్వాత తిరిగి సబ్ రిజిస్టర్ గా మంచిర్యాల కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

### మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో

## ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి:

### జిల్లా న్యాయమూర్తి ఎం.వి. రమేష్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** మిషన్ పరివర్తన అనే పేరుతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినోత్సవం పురస్కారించుకొని బుధవారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా జడ్జ్ ఎంవి రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ యువరాజ్ గారు, సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు గారితో పాటు ఎస్పీ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది. జిల్లా న్యాయమూర్తి ఎం వి రమేష్ గారు మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు, తల్లిదండ్రులు , జిల్లా ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిచ్చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం నిర్విరామ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 2024 సంవత్సరంలో ఇప్పటివరకు 24 కేసులలో 12 కిలోల738 గ్రాముల గంజాయి మరియు 14 గంజాయి మొక్కలను పట్టుకొని వీటిలో 40 మంది పైన కేసు చేయడం జరిగిందనీ తెలియ జేశారు .జిల్లాలో ఎవరైనా గంజాయి మరియు నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నట్లయితే పోలీసువారికి వారి వివరాలను 8712670505 తెలియజేయాలని తెలిపారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు , విద్యార్థులు అందరితో కలిసి గంజాయి ని రూపుమాపటానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమ తదనంతరం జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయం నుంచి కేబీ చౌక్ అంబేద్కర్ చౌక్ గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో జిల్లా ఉన్నత అధికారులు,యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** ప్రభుత్వ విద్యాసంస్థలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం రోజున బందుకు పిలుపునివ్వడం జరిగింది.నేడు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గిస్తూ, తగిన సౌకర్యాలు కల్పించకుండా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించకుండా అరకొర వసతులతో నెట్టుకొస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. అంతేకాకుండా కార్పొరేటు పాఠశాల యాజమాన్యాలతో ప్రభుత్వం కుమ్మక్కై పేద విద్యార్థులను అన్యాయానికి గురి చేస్తుంది.ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలకు పైగా గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు. ఎన్నికల హామీల్లోభాగంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు నిరుద్యోగులకు ఎన్నో చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు చేసిన న్యాయం ఏమీ లేదు ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించి, ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది.లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంతవరకు విద్యార్థుల పక్షాన ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం ఈ బందులో ఏబీవీపీ ఆసిఫాబాద్ నగర కార్యదర్శి కోడప కృష్ణ ఏబీవీపీ నాయకులు గడ్డల ప్రణయ్, గాడి శ్రావణ్, పెద్ద పెల్లి రోహిత్, సుద్దాల శ్రావణ్ పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల బారిన పడొద్దు....

**మత్తుపదార్థాల రహిత సమాజానికి అందరు కృషి చేయాలి: ఏసిపి ఎ రవికుమార్**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 26 (నినాదం న్యూస్):** నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా మత్తుపదార్థాల రహిత సమాజానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని బెల్లంపల్లి ఏసిపి ఎ రవికుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాధక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఏసిపి ఆధ్వర్యంలో జడ్ పి ఎస్ఎస్ బజార్ ఏరియా పాఠశాల విద్యార్థులు పోలీసు సిబ్బందితో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుండి కాంట చౌరస్తా వరకు విధ్యార్థులతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతు యువత మద్యం,గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమ సమాజ నిర్మాణాత్మకమైన సమాజ స్థాపనలో భాగ్య స్వాములు కావాలని తెలిపారు.అనంతరం విద్యార్థులు పోలీస్ సిబ్బంది మాదకద్రవ్యాల నిర్మూలనకై భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేసారు.ముఖ్యంగా యువత,విధ్యార్థులు తమ బంగారు భవిష్యత్తు ఏర్పాటు కొరకు ఉన్నత చదువులు చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్,రూరల్ సిఐ లు దేవయ్య,అఫ్జలుద్దీన్,టూ టౌన్,తాళ్ళగురిజాల,వన్ టౌన్ ఎస్ఐ లు డి రమేష్,గోపతి నరేష్,రమేష్,సిబ్బంది, విధ్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్కాను జిల్లాలో సమూలంగా రూపుమాపడమే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు!**
**రూ 8 లక్షల విలువైన నిషేధిత గుట్కా స్వాధీనం**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా గుట్కాలను సమూలంగా రూపుమాపడం అనే లక్ష్యంతో ఎస్పీ., డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభత్వ నిషేధిత గుట్కా అమ్ముతున్నారు అన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ టీం సీ ఐ రాణా ప్రతాప్ , ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి బుధవారం రోజున ఆసిఫాబాద్ పట్టణం లోనీ ఫారెస్ట్ చెక్ పోస్టు ఆఫీసు వెనుకల ఉన్న గోదాం లో ప్రభుత్వ నిషేధిత గుట్కా నిల్వలు గుర్తించి వాటిని పట్టుకుని వివరాలు అడిగి తెలుసుకోగ, మహరాష్ట్ర స్టేట్ చంద్రాపూర్ తాలూకా కి చెందిన అమిత్ కట్కంవార్ తండ్రి బాబాన్ వార్ వ.36 సం.లు కులం.వైశ్య వృత్తి.వ్యాపారం నివాసం గుర్నులే వాడి, ఓం నగర్, నియర్ స్వామి మెడికల్ , భివాపూర్ వార్డ్, చంద్రపూర్ పోస్ట్ ,డిస్ట్రిక్ట్ మహారాష్ట్ర కి చెందిన గోదం లో సుమారు ఎనిమిది లక్షల రూపాయల (రూ . 8,00,000/-) గుట్కా పట్టుకొవడం జరిగింది. ఇతని మీద పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 121/2024 తో sec 270,273 ఐ పి సీ 7(1)(20) సిగరెట్ అండ్ టొబాకో యాక్ట్ లతో కేసు నమోదు చేయబడిందని తెలిపారు. అదే విదంగా జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయించిన , పి డి ఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేసిన, నిషేధిత పదార్థాలైన గంజాయి , గుట్కా వంటి వాటిని విక్రయించిన, నిషేధిత ఆటలు అయినా మట్కా గ్యాంబ్లింగ్ , అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారి పైన మరియు ఏ ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు తెలిపినారు, ఎవరైనా నిషేధత మైన వాటిని విక్రయిస్తున్నట్టు గాని ట్రాన్స్పోర్ట్ చేస్తున్న సమాచారం ఉంటే 100 కు గాని సంభందిత ఎస్ హెచ్ ఓ కి గాని కాల్ చేసి తెలుపవలసిందిగా కోరనైనది, అట్టి సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని తెలి యజేశారు. ఈ నిషేదిత గుట్కాను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సీ ఐ రాణా ప్రతాప్, ఎస్ హెచ్ ఓ ఆసిఫాబాద్ మరియు ఎస్ ఐ . గంగన్న,పి సీ లు సంజీవ్ మరియు ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవ ర్యాలీ






**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినోత్సవం సందర్భముగా బుధవారం పాత కలెక్టర్ మైదా నము నుండి జిల్లా కోర్టు ప్రాంగాణములో గల జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ మీటింగు హాలు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించి జిల్లా న్యాయ సేవ సంస్థ మీటింగు హాలులో జిల్లా స్థాయి కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా జడ్జి చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ సునితా కుంచాల, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతిలు విచ్చేసి అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్విని యోగం అక్రమ రవాణా పై పాఠశాలలు, కళా శాలల విద్యార్థులకు, యువతకు సూచించారు. డ్రగ్స్ దుర్వినియోగం పై ఎస్.ఎస్.ప్రసాద్ ఒక లఘు చిత్రాన్ని నిర్మించి ముఖ్య అధితుల చేతుల మీదుగా యూట్యూబ్ నందు లఘు చిత్రాన్ని ఆవిష్కరించినారు. మాదక ద్రవ్యాల దుర్విని యోగంపై రాష్ట్ర కార్యాలయం, తెలంగాణ ప్రభుత్వము సరఫరా చేసిన గోడ ప్రతులను ముఖ్య అథితుల చేతులమీదుగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రొబేషన్, ఎక్సైజ్ శాఖ పరవేక్షకులు కే. మల్లారెడ్డి అధికారులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. ప్రతిమారాజ్, ఇండియన్ సైకియార్టిక్ సొసైటీ తెలంగాణా బ్రాంచ్ జనరల్ సెక్రెటరీ, ప్రొఫెసర్ డా. విశాల్, జిలా సంక్షేమ అధికారిణి ఎస్.కే. రసూల్ బీ, జిల్లా యువజన అభివృద్ధి అధికారిణి బి. శైలీ, ఇందూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర విజయానంద్, స్నేహ సొసైటీ సెక్రెటరీ ఎస్. సిద్దయ్య, గ్రేసీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఆర్. శోభా రాణి, పలువురు న్యావవాదులు, జిల్లా మైనారిటీ రెసిడేన్షియల్ పాఠశాల, కళాశాల, కాకతీయ కళాశాల, ఇతరా ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడీ సి.డి.పి. వో.లు, సూపర్వైజర్లు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది, రాష్ట్ర స్థాయి నుండి నియమించబడిన కమ్యునిటీ కో-ఆర్డినేటర్ షేఖ్ వసీం పాల్గొని చివరగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతిజ్ఞను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి

**కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్**





**కాగజ్ నగర్ జూన్ 26 (నినాదం న్యూస్):** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూ రంగా ఉండాలని కాగజ్‌నగర్ డీఎస్పీ కరు ణాకర్ అన్నారు. స్థానిక కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ నేడు అంతర్జా తీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం. ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనంలో పయనిస్తోందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వ నాశనం అవుతుందన్నారు. వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని తెలిపారు. ఒక ప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాలజాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు పాకిందన్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశా లలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. డ్రగ్స్, గం జాయి విక్రయించిన, వినియోగించిన నేరమేనని తెలిపారు. టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య, ఎస్సై అంజన్న, మహేందర్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్య ఎక్కడో పరిష్కార దిశగా అరుణ్ అక్కడ



**బెల్లంపల్లి జూన్ 26 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో వర్షాకాలం దృష్ట్యా తన స్వంత ఖర్చులతో శివాలయం కాలనీలో వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి సబ్బని అరుణ్ ట్రాక్టర్ల ద్వారా మొరం మట్టి పోయించి రహదారులను చదును చేయించారు. వార్డులోని శివాలయం ఏరియాలో వర్షం నీరు ఇండ్ల ముందు నిలుస్తు నడవడానికి ఇబ్బందికరంగా మారడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలియజేసిన వెంటనే ఆయన సకాలంలో స్పందించి రహదారులను చదును చేయించారని కాలనీ వాసులు తెలిపారు. అంతేకాకుండా వర్షపు నీరు నిలిచి దోమలు,ఈగలు,విష పురుగులు వలన ఇబ్బందులు పడుతు,రోగాల బారిన పడుతున్నామని తెలియజేయడంతో వర్షపు నీరు నిలవకుండా మట్టి పోయించి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను సైతం తొలగించడం అభినందనీయమని అన్నారు.కాలనీలో నెలకొన్న సమస్యలు తెలియజేసిన వెంటనే సకాలంలో స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అరుణ్ కు కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జిజిహెచ్‌లో మెడికల్ హెల్త్ నర్సింగ్ బ్యాచ్‌కి ఘనంగా బ్యాడ్జింగ్ వేడుక



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం):** నిజామాబాద్ జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం 2024 మెడికల్ హెల్త్ నర్సింగ్ బ్యాచ్కి సంబంధించిన బాడ్జింగ్ వేడుకలు ఘనంగా జరగాయి. సంవత్సరానికి సంబంధించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది ఒక ప్రక్క కాంట్రాక్ట్ లో పని చేస్తూనే మరో ప్రక్క చదువుతూ ఎంతో కష్టపడి మీరు సాధించుకున్న మీ ఉద్యోగానికి సరియైన సార్ధకత చేకూరాలంటే మీరు మీ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. రోగులతో సరియైన సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ వినయశీలురై భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాధించాలని సూచించారు. నర్సింగ్ వృత్తి చాలా బాధ్యతాయుతమైనదని, మానవతా విలువలతో కూడుకున్న దని తెలియజేశారు. రాష్ట్రంలో మన జిజిహెచ్ నిజామాబాద్‌లోని కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులలో 98 శాతం మంది ఉత్తీర్ణత సాధించి రెగ్యులర్ అవడం గర్వకారణంగా ఉంది అని అన్నారు. అనంతరం ప్రతి ఒక్క నర్సింగ్ అధికారికి వారి వృత్తికి చిహ్నమైన బ్యాడ్జిలను అందజేశారు. కార్యక్రమంలో చంద్రకళ నర్సింగ్ గ్రేడ్1, లలిత, చంద్రకళ నర్సింగ్ గ్రేడ్ II, పార్వతి, శివ పారిజాతం నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్ఎఓ లోన్ లిమిట్ 2 లక్షలకు పెంచి

# టెస్కాబ్ పంపాలని డిసిసిబి తీర్మాణం

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం)** : రైతులకు రైతు భీమా 2 లక్షలకు పెంచడం జరిగిందని, ఎస్ ఎ ఓ లోన్ లిమిట్ 2 లక్షలకు పెంచుటకు డిసిసిబి మహాజనసభ లో తీర్మాణి%శీ%చి టెస్కాబ్ నకు పంపాలని తిర్మాణం చేశారు. బుదవారం నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయం నందు 102 వ వార్షిక మహాజన సభను బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సంధర్భంగా డిసిసిబి చైర్మెన్ రమేష్ రెడ్డి మాట్లాడుతు.. మొట్టమొదటిగా ఏకకాలములో 2 లక్షలు ఋణమాఫీ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మహాజన సభలో రైతులను ఉద్దేశించి సం ఘాల చైర్మన్లు లేవనెత్తిన అంశాలను సమన్వయంగా పరిష్కారం చేస్తానని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంఘాలను బలోపేతం చేసేలా పలు చర్యలు చేపడతామని అన్నారు.. అలాగే బ్యాంకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహించుటకు బ్యాంకు అధ్యక్షులు సహకార శాఖ మాత్యులు తుమ్మల




నాగేశ్వర రావు ని కలిసి వారి సమయం మేరకు త్వరలో తేదీని ప్రకటిస్తామని తెలియజేసారు. ప్రస్తుతం పంట ఋణాలకి సంబంధించి మన బ్యాంకు ఇప్పటి వరకు అసైన్మెంట్ భూములకు ఎస్ఎఓ పంట రుణం ఇవ్వడం లేదు కానీ సంఘాల చైర్మన్ల అభిప్రాయం మేరకు ఈ విషయంపై బ్యాంకు అధ్యక్షులు సానుకులముగా స్పందించి టెస్కాబ్ వారి అనుమతి కోరుటకు తగు ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్క్ ఫేడ్ నుండి పిఎసిఎస్ లకు ఫర్టిలైజేర్ కొనుగోలు కొరకు క్రెడిట్ ఇచ్చేల తీర్మాణిచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి , ఐడిసిఎంఎస్ అధ్యక్షులు ఇంద్ర సేనా రెడ్డి , బ్యాంకు డైరక్టర్లు, ఐడీసీఎంఎస్ డైరక్టర్లు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార సంఘాల చైర్మన్లు, బ్యాంకు సిఈఓ నాగభూషణం , బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్‌కు చికిత్సతో నయం చేయవచ్చు

### యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు గణేష్ జైషేత్వాల్ వెల్లడి

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం)** : ఇటీవల కాలంలో ప్రజల్లో ప్రతి ఒక్కరిలో బ్లడ్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువయ్యారని 2024 సంవత్సరంలో ఈ క్యాన్సర్ తో బాధపడే బ్లడ్ డిసార్డర్ బోన్ మారో ఫాస్ట్ ప్లాంట్ సక్సెస్ రేట్లు 80% నుండి 90% కు మించిపోయాయని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోధ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు గణేష్ జై షేత్వార్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లోని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ హాస్పిటల్ లో బ్లడ్ క్యాన్సర్, బ్లడ్ డిజాస్టర్ పై విజయం సాధించిన ప్రపంచ రక్త మజ్జ మార్పిడి అవగాహన మాసం సందర్భంగా కాంకర్స్ తో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ రుగ్మతలు పూర్తిగా నయం చేయడమే కాకుండా ఈ చికిత్స ద్వారా సాధారణ రోగుల ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బ్లడ్ క్యాన్సర్ ను ద్రవ క్యాన్సర్ అనే పేరుతో కూడా పిలవబడడం జరుగుతుందన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలొమా వంటి వివిధ




రకాల క్యాన్సర్లు ఇలాంటివి ఉన్నాయని ఆయన వివరించారు. మన భారత దేశంలో తెలంగాణలో బ్లడ్ క్యాన్సర్ తో బాగా పదే వారు ప్రత్యేక పెరుగుతూనే ఉన్నారని దీనికి కారణం ఆధునిక నాగరికతతో సహా అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. బ్లడ్ క్యాన్సర్ ప్రజల్లో అవగాహన లేకపోవడానికి కారణం వారిలో ప్రజల్లో చైతన్యం లేకపోవడమే ముఖ్య కారణం అని ఆయన స్పష్టం చేశారు. బ్లడ్ క్యాన్సర్, బోన్ క్యాన్సర్లలో అనేక రకమైనటు వంటి ఎంతోమంది క్యాన్సర్ సమస్యలతో బాధపడుతున్నారని వారందరికీ శాశ్వత పరిష్కారం కోసం యశోద హైటెక్ సిటీ యాజమాన్యం అండగా నిలుస్తుందన్నారు. ఇలా ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టిన ఘనత తమది అన్నారు.అదేవిధంగా తమ ఆసుప త్రి లో పేద ప్రజలకు క్యాన్సర్ తో బాధపడే వారికి కూడా ప్రత్యేక వైద్య సదుపాయాలు రాయితీ కూడా అందిస్తామన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న బెడ్ క్యాన్సర్లు నియంత్రించేనేందుకు యశోద హాస్పిటల్ వైద్యం అందుబాటులో ఉందని ఆయన వెల్లడించారు.

# 9వ వార్డులో పరిధిలో వివిధ సమస్యలు

**మంచిర్యాల్ టౌన్ జూన్ 26 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల 9 వార్డులో సమస్యలు పుట్టగొడుగుల్లా నెలకొన్నాయి. 9వ వార్డు పరిధిలో గల వివిధ కాలనీలో మధుర నగర్ లో వీధి దీపాలు వెలగడం లేదు. దాంతోపాటుగా డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉండడం వలన నివాసల్లో వాడే మురికి నీరు పారుతూ వ్యాధులకు దారి తీసే అవకాశం ఉంది. అలాగే కాలనీ పరిధిలో గల పిచ్చి మొక్కలను తొలగించాల్సిన సిబ్బంది విఫలమవుతున్నారు. అలాగే రంగపేట కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అపరిశుభ్రంగా ఉంది. అంతేకాకుండా రోడ్డు మార్గాలు సైతం అస్తవ్యస్తంగా పగుళ్లతో దర్శనమిస్తున్నాయి. రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనాలు దారులు ఇబ్బంది పడుతున్నారు. పద్మావతి గార్డెన్ పరిధిలోగల నివాస గృహాలకు ప్రస్తుత వర్షాకాల ప్రభావం వలన ముంపుకు గురి అయ్యే అవకాశం ఉన్నందువలన ఆ పరిధిలోగల నివాస గృహస్థులకు అవేర్నెస్ కల్పించాల్సిన బాధ్యత స్థానిక నాయకుల పై ఉంది.అలాగే వారి పరిధిలో గల డ్రైనేజీలు శుభ్రపరచి, తాగునీరు సౌకర్యానికి ఎలాంటి అవంతరాలు కలుగకుండా, అలాగే విద్యుత్ సరఫరా లో అవాంతరాలు జరగకుండా చూసే బాధ్యత స్థానిక కౌన్సిలర్ పై ఉంది. ఇప్పటికైనా సంబంధిత పురపాలక సంఘం కమిషనర్ తో పాటుగా స్థానిక కౌన్సిలర్ తన వార్డు పరిధిలోగల సమస్యలకు కృషిచేసి ప్రజల యొక్క అసౌకర్యాలకు బాధ్యత వహించి వారి మన్ననలు పొందాలని ఆశిద్దాం